ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 05 జూన్ , 2025 | పేజీలు : 06

## సిపిఐ దేవరకొండ మండల కార్యదర్శిగా సుదర్శన్‌రెడ్డి




**ప్రజాపక్షం/దేవరకొండ :** సిపిఐ దేవరకొండ మండల 14వ మహాసభ మంగళవారం గొట్టిముక్కల గ్రామంలో జరిగింది. ఈ మహాసభలో నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా దేపా సుదర్శన్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా నూనె రామస్వామిని ఎన్నుకున్నారు. ఈ మహాసభలో 32 మంది కౌన్సిల్ సభ్యులు, 11 మంది కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ మహాసభలో పార్టీ చేసిన తీర్మాణాలు శ్రీశైల సొరంగ మార్గం పూర్తి చేసి, నక్కలగండి నుండి డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని, గొట్టిముక్కల ప్రాజెక్టులో భూములు కొల్పొయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, భూ భారతి, ధరణికి తేడా లేమిటో చెప్పాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలకు వర్తించే విధంగా ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. రైతు భరోసా 10 ఎకరాల వరకు ప్రతి రైతుకు అమలు చేయాలని మహాసభలో తీర్మానించారు.

# శిశు మరణాలను తగ్గించాలి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** శిశు మరణాలు తగ్గించడాన్ని వైద్య ఆరోగ్య ,మహిళా శిశు సంక్షేమ, అనుబంధ శాఖలు సవాల్‌గా తీసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ విషయంలో అన్ని శాఖలు,వారి ప్రతినిధులు చిత్తశుద్ధితో కృషి చేయాలని పిలుపునిచ్చారు. శిశు మరణాలను తగ్గించేందుకు ఆస్కారమున్న ప్రతి కేసు విషయంలో మొదటి నుండి కృషి చేయాలని, ఒక శిశువుని కాపాడడం వల్ల ఒకరి జీవితాన్ని రక్షించిన వారమవుతామని అన్నారు. ఈ బాధ్యతను ఒక ఉద్యోగిగా కాకుండా, ఒక మనిషిగా ఇతరుల ప్రాణాలు రక్షించే అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావించి పని చేయాలని చెప్పా రు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నల్లగొండ, మిర్యాలగూడ డివిజన్ల లో సంభవించిన శిశు మరణాల పై నిర్వహించిన సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శిశు మరణాలను తగ్గించేందుకు మహిళ గర్భం దాల్చినప్పటి నుండి శిశువు పుట్టిన తర్వాత ఒక సంవత్సరం వరకు నిరంతరం పరీక్షలు నిర్వహిస్తూ, పర్యవేక్షిస్తూ తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నారు. మొదటి కానుపుకే కాకుండా రెండు, మూడు ఎన్ని కాన్పులైనా సరే తప్పనిసరిగా ఈ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జూన్ 12 నుండి జిల్లా వ్యాప్తం గా ఒక షెడ్యూల్ ను స్పందించి ఈ షెడ్యూల్ ప్రకారం ఆశ ,అంగన్వాడీ, సైన్సు టీచర్లు పాఠశాలల్లోని విద్యార్తినిలకు అవగాహన కల్పించాలని చెప్పారు . శుక్రవారం లోగా జాబితా తయారు చేసి సమర్పించాలని జిల్లా విద్యా శాఖ అధికారిని ఆమె ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా ఏరియా ఆస్పత్రిల కోఆర్డినేటర్ డాక్టర్ మాత్రు నాయక్ ,డీఈఓ ,డిప్యూటీ డి ఎం హెచ్ వో లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## జంగయ్య ఆశయసాధనకు కృషి

**ప్రజాపక్షం/చింతపల్లి :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు కొలుకులపల్లి జంగయ్య ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని మునుగోడు మాజీ ఎంఎల్‌ఏ ఉజ్జిని యాదగిరిరావు అన్నారు. జంగయ్య 9వ వర్థంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన స్మారక స్థూపానికి పార్టీ శ్రేణులు నివాళులు అర్పించాయి. ఈ సందర్భంగా యదగిరిరావు మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం జంగయ్య కడవరకు ఎర్రజెండ పక్షాననే నిలిచిన నిబద్ధత గల నాయకుడు అన్నారు. పేదల సంక్షేమం కోసం పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అమరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకుని ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, మండల కార్యవర్గ సభ్యులు మల్లోజు శేఖరాచారి, కొలుకులపల్లి కొండల్, గుండ్లపల్లి రాములు, శంషొద్దీన్, జావిద్, అలీ, జలాల్, ప్రవీణ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



## కరాటేలో నిడమనూరు విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

**ప్రజాపక్షం/నిడమనూరు:** సుమన్ షాటోఖాన్ స్పోర్ట్స్ కరాటే డో అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 1న నిర్వహించిన 30వ జాతీయస్థాయి కరాటే పోటిల్లో నిడమనూరు కు చెందిన విద్యార్థులు గోల్డ్,సిల్వర్,బ్రౌంజ్ మేడల్స్ ను సాధించినట్లు సుమన్ షాటోఖాన్ స్పోర్ట్స్ కరాటే డో అకాడమి నల్గొండ జిల్లా అధ్యక్షులు కరాటే కోచ్ పోతుగంటి శ్రీనివాస్ తెలిపారు, బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డ్స్ సాధించిన విద్యార్థులను నిడమనూరు తహసీల్దార్ జంగాల కృష్ణయ్య, ఎస్ఐ ఉప్పు సురేష్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అండర్ 10ఇయర్స్ బాలికల విభాగం లో వీణ, జీవ శ్రీ, ధరణి, గోల్డ్ మెడల్ సాధించగా అండర్ 14ఇయర్స్ విభాగంలో బాలికలు పోతుగంటి రూప, పోలేపల్లి లౌలి, గోల్డ్ సాధించగా అండర్ 14ఇయర్స్ బాలుర విభాగంలో ఆవుల రామ్ చరణ్, మాధవ్ సాయి, హార్షిత్, శివశంకర్,గోల్డ్ మెడల్స్ సాధించారు,సిల్వర్ విభాగం లో దిక్షిత,గాయత్రి,నిఖిల్, శ్రీ చరణ్, మోహన్ వీర్, హేమంత్, సాధించగా జగదీశ్ చంద్ర, కార్తీక్, చరణ్, జ్ఞానదీప్, చందర్, తేజస్విని, లాస్య ప్రియా మహేశ్వరి భవ్య, విజయలక్ష్మి, తణ్మయి శ్రీ, ఉన్నారు. వీరందరికి సినీ హీరో రణదీర్,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర చతుల మీదుగా మెడల్స్ సర్టిఫికెట్ లు అందుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల




# ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజుల మోత?

### ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు..

### నియంత్రించాలేని విద్యాశాఖ ఆధికారులు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** త్వరలో పాఠశాలలు, కళాశాలలు పున ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రైవేట్ విద్యాసంస్థలు,కార్పోరేట్ స్థాయిలో ఫీజులను విపరీతంగా పెంచాయి. రాష్ట్రంలో విద్య వ్యాపారంగా మారి పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువు దూరమయ్యే పరిస్థితులు దాపరించాయి. విద్యాశాఖ మాత్రం తమకు ఏమి పట్టనట్లుగా వ్యవహరించడంతో ప్రైవేట్ విద్యాసంస్థలు ధనార్జనే ధ్యేయంగా పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నా నియంత్రించేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాల, కళాశాలలో సుమారు 5 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు.ఎల్ కేజీ నుంచి పదో తరగతి, ఇంటర్మీడియెట్ వరకు ల పీజులు, బస్సు రవాణా, ఇకరా ఇతరాలు కలిపితే రూ. 20 వేల నుంచి ఒక లక్ష రూపాయల వరకు ఖర్చ అప్పుతోంది. కార్పొరేట్ స్థాయికి వెళ్తే మూడు లక్ష వరకు ఖర్చు అవుకోంది. పిల్లల చదువుల కోసం మధ్య తరగతి కుటుంబాలు కార్పొరేట్ పాఠశాలల పైపు మొగ్గు చూపుతున్నాయి. ఇంజనీరింగ్ కు పీజురీయింబర్మెంట్ మిన హాయించినా కళశాలలో ఫీజులు లక్షల్లోనే ఉన్నాయి. మరోవైపు హాస్టల్ ఫీజులు అదుపు భారం పడుతుంది. దీనికి తోడు ఈవెంట్స్ పేరుతో అదనపు వసూళ్లు చేస్తున్నారు. పుస్తకాలు బ్యాగుల తో పాటు యూనిఫాంలు, టిఫిన్ బాక్సులు బెడ్ సీట్లు ఇతర వస్తువులకు

**ఒక్కో కుటుంబంపై లక్షల్లో భారం**

ఒకవైపు నిత్యావసర సరుకుల ఖర్చులు అడ్డగోలుగా నెల ఆదాయ, వ్యయాలపై భారం పడుతుంది. ఎంత భారం పడినా సామాన్య మధ్యతరగతి ప్రజలందరూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలనే తలంపుతో ఉన్నారు..పట్టణ కేంద్రాలతో పాటు మండల, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రైవేట్ పాఠశాలలు పెద్ద ఎత్తున పుట్టుకు వస్తున్నాయి. ముఖ్యంగా పట్టణాల్లో విద్యాసంస్థల యాజమాన్యాలు కార్పొరేట్ పేరు చెబుతూ హైటెక్ ప్రచారం చేస్తున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మెగ్గు చూపడంతో ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం ఇష్టం వచ్చినట్లుగా ముక్కుపిండి అధిక ఫీజులను వసూలు చేస్తున్నారు. ఇప్పటికైన విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి నాణ్యమైన విద్యను అందిస్తే పేద మధ్యతరగతి తల్లిదండ్రులకు భారం తగ్గుతుందని పలు విద్యార్థి సంఘాలు పేర్కొంటున్నాయి.

**అధిక ఫీజులను నియంత్రించాలి:**

**ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ**



ప్రైవేట్ విద్యాసంస్థలు కార్పోరేట్ స్థాయిలో ఫీజులను విపరీతంగా పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజల నడ్డి విరిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ ఆరోపించారు.ఫీజుల నియంత్రణపై విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రవేట్ విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.





# పిచ్చికుక్కల స్వైర విహారం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ నియోజక వర్గం వ్యాప్తంగా పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. పల్లె,పట్టణం అనే తారతమ్యం లేకుండా ఏ సందులో చూసిన,మెయిన్‌రోడ్లపై చూసినా కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. బుధవారం హుజూర్‌నగర్ మండలంలోని అమరవరం,మఠంపల్లి మండలంలోని అల్లీపురం గ్రామాలలో పలువురు ఉపాధి హామీ కూలీలపై పిచ్చికుక్కలు దాడి చేసి గాయపరిచాయి. అల్లీపురం,అమరవరంలలో కలిపి సుమారుగా 9 మందిపై దాడి చేసి గాయపరచడంతో హుజూర్‌నగర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బాధితులు వ్యాక్సిన్ వేయించుకుని చికిత్స పొందుతున్నారు. కుక్కల బెడద గురించి గతంలోనే అధికారులకు పిర్యాదు చేశామని,ఐనా పట్టించుకున్న నాథుడే లేడని వారు వాపోయారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కుక్కల నుండి తమను కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ సత్యం



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** మండలంలోని ధర్మోజిగూడెంలోని జయ కన్వెన్షన్ హాల్లో సంస్థాన్ నారాయణపురం మండల మన తెలంగాణ రిపోర్టర్ పందుల వెంకటేశ్వర్లు మమతల కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కె.శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చన గోని గాలయ్య, సీపీఐ మండల కార్యదర్శులు పల్లె శేఖర్ రెడ్డి, దుబ్బాక భాస్కర్, సీపీఐ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# భూములపై పూర్తి హక్కులు

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం నాగారం గ్రామంలో బుధవారం నిర్వహించిన భూ భారతి సదస్సులో కలెక్టర్ హనుమంతురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. గత ధరణి పోర్టల్ వలన జరిగిన నష్టం ప్రస్తుత భూ భారతి చట్టం వల్ల జరిగే మేలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి జి.దశరథ, రెవెన్యూ అధికారులు రైతులు పాల్గొన్నారు.



# సిఎం తుర్కపల్లి సమావేశాన్ని జయప్రదం చేద్దాం



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 6వ తేదీన తుర్కపల్లి మండలం తిరుమలాపురం గ్రామంలో నిర్వహించే ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సభ విజయానికి మండల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వెళ్ళడానికి చేయాల్సిన ఏర్పాట్లపై ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ఆలేరు అభివృద్ధియే ధ్యేయంగా నిరంతరం పని చేస్తూ తన జన్మదినోత్సవం సందర్భంగా ఆలేరు నియోజక వర్గ అభివృద్ధి సంక్షేమంలో భాగంగా రు.1500 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా, తండ శ్రీశైలం గౌడ్, ముద్దసాని సిద్ధులు గౌడ్, ఓబిసి మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు పోతగాని మల్లేష్ గౌడ్, మోహన్ రెడ్డి, పాశం అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యకళాశాలకు పార్థివ దేహం అప్పగింత



**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్ :** నకిరేకల్ ప్రాంతానికి చెందిన మిర్యాల వెంకట నరసమ్మ(83),బుదవారం ఉదయం 7.25 గం లకు స్వర్గస్తులైన్నారు.ఆమె పార్థివ దేహని నల్లగొండ ప్రభుత్వ వైద్యకళాశాలకు దానం చేశారు.క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో కుటుంబ కుమారుడు సత్యనారాయణ,బంధుమిత్రులను సంప్రదించి మరణానంతర పార్థివ దేహ దానం గురించి వివరించగా లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ ప్రతినిధులు రామ్మోహన్,రేపాల సతీష్,ల అనుమతి పత్రాలతో నల్లగొండ ప్రభుత్వ వైద్య కళాశాల కు వైద్య పరిశోధనల నిమిత్తం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కంటి వైద్యులు,ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ పుల్లారావు మాట్లడుతూ ప్రస్తుత సమాజంలో అన్ని దానాల కన్నా నేత్రదానం, అవయవ దానం, పార్థివ దేహ దానం ఎంతో గొప్పదని దీని ద్వారా ఎంతో మందికి వెలుగునివ్వవచ్చని పార్దేవదేహ దానం ద్వారా వైద్య పరిశోధనలుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కొనియాడారు.చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇది నాలుగవ శరీర దానం అనే ఇప్పటి వరకు 10 పార్థివ దేహాలను తన సహకారం తో ప్రభుత్వ వైద్యకళాశాలకు అందించామని తెలిపారు.వెంకట నరసమ్మ మృతదేహాన్ని నకిరేకల్ నుంచి నల్లగొండకు రవాణా సౌకర్యము ఉచితంగా అంబులెన్స్ ను కల్పించి మెడికల్ కాలేజీలో తగిన ఏర్పాట్లను సమకూర్చడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఐ డొనేషన్ సెంటర్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల, బచ్చలకూర జానీ, సలీం, నరాల రాము, సంకు వెంకన్న, వేముల సాయి,లయన్స్ క్లబ్ నకిరేకల్ సభ్యులు పాల్గొన్నారు.

# గొల్ల కుర్మలకు నగదు బదిలీ వెంటనే ప్రారంభించాలి

మద్దెపురం రాజు

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** గత అసెంబ్లీ ఎన్నికల ముందు గొల్ల కుర్మలకు ఇస్తామన్న రెండు లక్షల రూపాయల నగదు బదిలీ పథకం వెంటనే ప్రారంభించాలని గొర్రెల, మేకల పెంపందార్ల సంఘం జిఎంపిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం భువనగిరిలోని టియస్జీవో భవనంలో జిఎంపిఎస్ భువనగిరి మండల సదస్సు దేవునూరి బాలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 2017లో ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకంలో రెండవ విడతగా జిల్లాలో 13000 యూనిట్లు రావాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో నగదు బదిలీ ద్వారా ప్రతి ఒక్కరికి రెండు లక్షల రూపాయల చొప్పున జమ చేస్తామని హామీ ఇచ్చి యేడాదిన్నర దాటినా అమలు చేయలేదని విమర్శించారు. యాదాద్రి జిల్లాలో 342 మంది రూ.43,750 చొప్పున నాలుగేళ్ళ క్రితం డీడీలు తీసి కలెక్టర్ ఖాతాలో జమ చేయగా ప్రస్తుత ప్రభుత్వం వారికి డబ్బులు తిరిగి ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నగదు బదిలీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తమ వాటా కోసం గొల్ల కుర్మలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మ, ఉపాధ్యక్షులు మద్దెపురం బాలనర్సిహ్మ, జిల్లా కమిటీ సభ్యులు ర్యాకల శ్రీనివాస్, తెల్జూరి మల్లేష్, మన్నెబోయిన రాజలింగం మండల కార్యదర్శి పాక జహంగీర్, పర్వతి దశరథ, ఉడుత అంజనేయులు, తోటకూర అశోక్, వడ్డె జమదగ్ని, కడారి కృష్ణ, కదిరె జంగయ్య, దయ్యాల మహేష్, వడి నాగరాజు, వడ్డే రమేష్, పాక వెంకటేష్, గొర్ల మహేష్, పాక శివ మణి, గంగన బోయిన పాండు,దయ్యాల మల్లేష్, మదిరే రాజయ్య, కిష్టయ్య, పాల్గొన్నారు.






# అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** అంకితభావంతో పనిచేస్తేనే ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని మనోరమ హోటల్‌లో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిత్యం వారికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు నా వంతుగా కృషి చేశానని తెలిపారు. ప్రజల పక్షాన పోరాడినందుకు వారు నాకు అండగా నిలిచి సహకరించినందుకే నేడు తను ఈ స్థాయిలో ఉన్నానని గుర్తు చేశారు. త్వరలో జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో తండాలలో ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు ప్రదీప్ నాయక్, దన్ సింగ్ నాయక్, భగవాన్ నాయక్, లక్పత్ నాయక్, రవి నాయక్, ప్రదీప్ నాయక్, సురేందర్ నాయక్, కేలవత్ నగేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌జి కళాశాల డిగ్రీ ఫలితాలు విడుదల





**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నాగార్జున ప్రభుత్వ కళాశాల డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల తుది ఫలితాలు బుధవారం విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ తెలిపారు. 2025 ఏప్రిల్‌లో నిర్వహించిన రెండు, నాలుగు, ఆరు సెమిస్టర్ల ఫలితాలపై సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ జి ఉపేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సమావేశంలో నాగార్జున ప్రభుత్వ కళాశాల పరీక్షల నియంత్రణాధికారి బత్తిని నాగరాజు ఫలితాల విశ్లేషణ నివేదికను సమర్పించారు.బిబిఏ,బికాం విభాగాలలో అత్యధికంగా 87 శాంత,బిఎస్‌సి(ఫిజికల్ మరియు లైఫ్ సైన్సెస్)లో రెండు, నాలుగు సెమిస్టర్‌లలో అత్యల్పంగా 17 శాతం విద్యార్థులు పాసయ్యారు. చివరి సంవత్సరం పూర్తిచేసిన విద్యార్థుల్లోబిబిఏ 83శాతం బి.కాం 80శాతం బిఎ లైఫ్ సైన్సెస్69శాతం ఉత్తీర్ణత నమోదు అయింది. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి డా.ఎన్. ఉపేందర్ మాట్లాడుతూ ఫ్యాకల్టీ మెంటరింగ్ మరియు రిమీడియల్ క్లాసులు నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించుటకు కృషి చేయాలని సూచించారు. విద్యా ప్రమాణాలను పాటిస్తూ ఆశావాహమైన ఫలితాలను సాధించిన అధ్యాపకులను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. పరంగి రవికుమార్, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ప్రసన్నకుమార్, అధ్యాపకులు కోటయ్య, చంద్రయ్య, నాగరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం రైతులకు మేలు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** భూభారతి చట్టం రైతులకు మేలుచేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండలంలోని ధర్మారం గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమి రైతులు కాస్తులో కబ్జలో ఉన్న రైతులకు పట్టాదారు పాస్ బుక్‌లు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు తమ భూములు తప్పులు లేకుండా చూసుకోవాలి అని చూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.



# సాగర్‌లో మంచినీటికి బదులు రంగు నీరు



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో ప్రతీ రోజు రంగు మారిన నీరు కాలనిలో సరఫరా అవుతోంది. నీరు మురికిగా ఉండి పచ్చగా పసరు పేరుకుపోయి వస్తుండటంతో ప్రజలు మినరల్ వాటర్ ప్లాం ట్‌ల వైపు పరుగులు పెడుతున్నారు. నీటిని శుద్ధి చేయకుండానే సరఫరా చేస్తున్నారని ప్రజలు ఆరో పిస్తున్నారు. కొన్ని రోజులుగా ఈ నీటిని తాగటం వల్ల కాలనీలో టైఫాయిడ్, విషం జ్వరాలు విజృంభిస్తున్నాయి. రెండు రోజులకు ఒకసారి సరఫరా అయ్యే నీరు పసరు రంగు లో ఉండడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురుస్తూండటంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండగా, ఈ నీరు తాగడంవలన వేరే రకాల వ్యాధుల బారినపడే అవకాశం ఉందని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**నీటి శుద్ధి చేస్తున్నారా? చేస్తే రంగుమారిన నీరు ఎందుకొస్తుంది ?**

గతంలో స్థానికంగా ఉన్న ఫిల్టర్ హౌస్ లో నీటిని శుద్ధి చేసి మున్సిపాలిటీ ప్రజలకు అందించేవారు.ఆ తరువా పైలాన్ కాలనీ లోనూతనంగా ఫిల్టర్ హౌస్ నిర్మించినా అక్కనీటిశుద్ధి ప్రక్రి య జరుగక ఒట్టి బ్లీచింగ్ కలిపి నేరుగా సాగర్ ప్రాజెక్టు నీరే ట్యాంకులకు ఎక్కించి ఆ నీటినినే సరఫరా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.నీరు దుర్వాసన రాకుండా కాలనీకి సరఫరా అయ్యే ట్యాంకుల్లో ఎక్కువ మొత్తంలో బ్లీచింగ్ పౌడర్ కలిపి సరఫరా చేస్తున్నారని అయినా సరే నీరు పాకుడు వాసన వస్తుందని నీటిని శుద్ధి చేస్తే నీరు పసరు రంగు లో ఎందుకు ఉంటుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.తాగేందుకు కాదుకదా వాడకానికి కూడా నీరు పనికి రాకుండా పోతోందని, నల్లాల నుంచి వచ్చే పసరు రంగు నీటిని వేడి చేసి చల్లార్చినా రంగు మారక పోవడం తో నీటిని తాగలేక పోతున్నామని, బిందెల్లో పట్టిన నీరు పారబోస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు. అసలే రెండు రోజులకు ఒకసారి సరఫరా అయ్యే మంచి నీరు ఇలా మురికిగా ఉండటంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు రేషన్ కార్డులను సరెండర్ చేయాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ప్రభుత్వ ఉద్యోగులు తమ రేషన్‌కార్డులను సరెండర్ చేయాలని హుజూర్‌నగర్ తహశీల్దార్ నాగార్జున్ రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ తహశీల్దార్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షే పథకాలు నిజమైన లబ్ధిదారులకు మాత్రమే అందాలన్నారు. కావున ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారు స్వచ్ఛందంగా తమ రేషన్‌కార్డులను వదులుకోవాలన్నారు. భార్య, భర్తలలో ఏఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగులైనా వారు రేషన్‌కార్డును కలిగి ఉండకూడదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులు తమ రేషన్‌కార్డులను సరెండర్ చేయకుండా,సంక్షేమ పథకాలకు దరకాస్తులు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అల్పాహారం పంపిణీ



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** అయ్యప్పస్వామి వారి జన్మ నక్షత్రమైన ఉత్తరనక్షత్రాన్ని పురస్కరించుకుని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు స్వాతి దంపతులు అల్పాహారం పంపిణీ చేశారు. పట్టణంలోని పలు కూడళ్లలో, దేవాలయం వద్ద ఉండే అభాగ్యులకు, నిరాశ్రయులకు అల్పాహారం, వాటర్ బాటిల్, బిస్కేట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాయిప్రీతి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** సిఎం సహయ నిధి పేదలకు పెన్నిదని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వేణారెడ్డి లు అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం రిలిఫ్ పండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో సూర్యాపేట మండలంలో ముగ్గురికి, ఆత్మకూర్(ఎస్) ఐదుగురికి, చివ్వెంల మండలంలో ఆరుగురికి, సూర్యాపేట పట్టణంలో 20 మంది లబ్ధిదారులకు మొత్తం 38 చెక్కులు 15 లక్షల 9500 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్‌అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కక్కిరేణి శ్రీనివాస్, ధారావత్ వీరన్ననాయక్, చింతమల్ల రమేష్, వేములకొండ పద్మ, దివ్య, మందాడి శేఖర్, నాగుల వాసు, మద్దెబోయిన శ్రీనివాస్, తంగేళ్ల కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



# మార్నింగ్ వాక్‌లో పారిశుధ్య పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/మునుగోడు:** మునుగోడు మండలంలోని పలు గ్రామాలలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మార్నింగ్ వాక్ చేసుకుంటూ పారిశుద్ధ పనులను అభివృద్ధి పనులను పరిశీలించారు. మండలంలోని పులిపలుపుల గ్రామం చేరుకుని వీధులన్ని కలియ తిరుగుతూ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.అనంతరం ఇటీవల బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు నుండి పులిపలుపుల చెరువుకు నీరు అందించడానికి తన సొంత ఖర్చులతో కాలువ తవ్వించి నీటిని తరలించిన నేపథ్యంలో పులిపలుపుల పెద్ద చెరువులో ఎంత మేరకు నీరు చేరుకుంది చెరువు కట్ట పటిష్టంగా ఉందా లేదా అనే విషయాలతో పాటు చెరువు అలుగును గ్రామస్థులతో కలిసి పరిశీలన చేశారు. పులిపలుపుల నుండి బీరెల్లిగూడం గ్రామం వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించి.రోడ్డుకు చుట్టు పక్కల ఉన్న రైతులతో మాట్లాడారు రోడ్డు ను ప్రమాదకర మూలమలుపులు లేకుండా స్ట్రెట్ గా ఉండేలా చూడాలని రోడ్డు కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశించారు. ఉకోండి గ్రామానికి చేరుకుని ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొండ మురళి, మర్రి మత్స్యగిరి యువకుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# కొరటికల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** మండలంలోని కొరటికల్ గ్రామంలో శ్రీ భవాని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకులు, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల నాయకులు శ్రీరాముల అత్రి ఆధ్వర్యంలో హబ్సిగూడ లోని నియో విజన్ కంటి ఆసుపత్రి వారి వైద్య బృందం సహకారంతో గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భవాని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకులు శ్రీరాముల అత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ నేత్రాలను జాగ్రత్తగా చూసుకోవాలని కంటి చూపు తేడా అనిపిస్తే వెంటనే నేత్ర వైద్యులను సంప్రదించాలని కోరారు. కన్న తల్లి లాంటి స్వంత ఊరి ప్రజలకు నా వంతు సేవలు అందించే ఉద్దేశ్యంతో నియో విజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశానని తెలిపారు. గ్రామ ప్రజలు, మహిళలు, వృద్ధులు ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ కంటి వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు చేయించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణు, సూర్య, నియో విజన్ కంటి ఆసుపత్రి సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సభను విజయంతం చేయాలి

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తిరుమలాపురం గ్రామంలో ఈనెల 06వ తేదిన సుమారు 1500 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇతర శాఖల మంత్రులు రానున్న నేపథ్యంలో ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభకు గుండాల మండలం నుండి భారీ ఎత్తున నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువత తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని గుండాల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఏలూరి రాంరెడ్డి కోరారు.

# గుర్తుతెలియని వాహనం ఢీ... యాచకుడి మృతి



**ప్రజాపక్షం/నందికొండ:** తెల్లవారుజామున నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ బైపాస్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో యాచకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానిక ఎస్సై సంపత్ గౌడ్ తెలిపారు. బుధవారం పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని చుట్టుపక్కల వారిని విచారించగా అతడు గత వారం రోజులుగా పైలాన్ కాలనీ లో సంచరిస్తూ భిక్షాటన చేస్తూ ఫుత్ పాత్ పై పడుకునే వాడని ,అతని వయసు సుమారు 70 సంవత్సరాలు ఉండి హిందీ మాట్లాడే వాడని ఎవరికైనా అతని ఆచూకీ తెలిసినా విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని ఎస్ఐ సంపత్ గౌడ్ తెలిపా రు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన అన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ బడిబాట ప్రచార జాతా




**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా టీఎస్ యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో బడిబాటప్రచార జాతా శాఖ తుర్కపల్లి మండలంలో పర్యటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి ఆ పాఠశాలలో ఉన్నటువంటి వనరులను సక్రమంగా వినియోగించుకోవాలని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని వివిధ గ్రామాలలో ఉన్నటువంటి విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. అదేవిధంగా హంగు ఆర్బాటాలు చూసి ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులను పంపకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటాచారి, మండల అధ్యక్షులు బిక్షమయ్య, సీనియర్ నాయకులు డి.వి.ఋషి, వెంకన్న, రవికుమార్, శ్రీనివాస్ రెడ్డి,వెంకన్న, నాయకులు పోతరాజు జహంగీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి : ఎఐఎస్ఎఫ్



**ప్రజాపక్షం/చింతపల్లి :** ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొని ఉన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి, మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంషొద్ధిన్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఎంఇఓ కార్యాలయంలో పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రం అందించారు. విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందించి, నాణ్యమైన మధ్యాహ్నభోజనం, పాఠశాల దుస్తులు అందించాలన్నారు. మరుగుదొడ్లను శుభ్రపరిచి, సరిపడ తరగతి గదులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగునంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి జావిద్, సిహెచ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ పథకానికి దరఖాస్తులు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** 2025/26 విద్యాసంవత్సరానికి సంబంధించి బెస్ట్ అవైలబుల్ పథకము లో జిల్లాకు మొత్తము (34) సీట్లు మంజూరు కాగా అందులో నుండి ఎస్‌టి లంబాడ విద్యార్థినీ, విద్యార్థులకు (28) సీట్లు, ఎస్‌టి ఎరుకల విద్యార్థినీ, విద్యార్థులకు (03) సీట్లు, పిటిజి కులముల వారికి (03) సీట్లు చొప్పున కేటాయించడం జరిగిందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి తెలిపారు. జిల్లా లో గిరిజన తెగలలో గల ఉపకులములకు చెందిన వారు పిటిజి ఉపకులమునకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఈనెల 17 లోపు దరఖాస్తు లు చేసుకోవలనీ సూచించారు.

# భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులు





**ప్రజాపక్షం/చింతపల్లి:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఆర్‌డిఒ రమణారెడ్డి కోరారు. మండల పరిధిలోని పికె మల్లేపల్లి, కొక్కిరాల గౌరారంలో గ్రామాలలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో ఆర్‌డిఒ పాల్గొని రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ సదస్సులు ఉదయం నుండి సాయంత్రం వరకు ఆయా గ్రాపంచాయతీలలో రైతుల నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తామని ఆయన తెలిపారు. కొక్కిరాల గౌరారంలో 32 దరఖాస్తులు, వర్కాల గ్రామంలో 02 దరఖాస్తులను రైతుల నుండి అధికారులు స్వీకరించారు. నేడు తిరుమలాపురం, మదనాపురం గ్రామాలలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు ఈ సదస్సుకు హాజరై భూ సమస్యలు ఏమైనా ఉంటే పూర్తి ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ప్రభుత్వం రైతుల భూ సమస్యల కోసం నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులను మండల పరిధిలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తహాశీల్దార్ నరేందర్ అన్నారు. రెండవ రోజు బుధవారం మండల పరిధిలోని ఫకిర్‌పురం, చింతకుంట్ల రెవెన్యూ గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఫకిర్ పురంలో రైతుల నుండి 5 దరఖాస్తులు, చింతకుంట్లలో 14 దరఖాస్తులు వచ్చినట్లు తహాశీల్దార్ నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తహశీల్దార్ ప్రశాంత్, ఎంఆర్ఐ ఓర్సు శ్రీనివాస్, ఏఆర్ఐ ఐశ్వర్యరెడ్డి, సినియర్ అసిస్టెంట్ దయాకర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాస్, సుష్మ, సంగీత, కవిత, విఆర్‌ఏలు రామకృష్ణ, మహముద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి**



**ప్రజాపక్షం/గుండాల;** రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఎస్. హరికృష్ణ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని పెద్దపడిశాల, అంబాల గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. పెద్దపడిశాల రెవెన్యూ గ్రామంలో 85 దరఖాస్తులు, అంబాల రెవెన్యూ గ్రామంలో 44 దరఖాస్తులను రైతుల వద్ద నుండి స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ నీలిమ, ఆర్ఐ అనసూర్య, సినియర్ అసిస్టెంట్, రైతులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య ఏర్పాట్ల పరిశీలన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని బంగారుగడ్డ ఈద్గాలో బక్రీద్ సందర్భంగా నమాజ్ కోసం పారిశుద్ధ్య తదితర ఏర్పాట్లను మున్సిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్ బుధవారం పరిశీలించారు. ఈద్గా ప్రార్ధనల ప్రాంతాన్ని శుభ్రపరచాలని, అదేవిధంగా గత సంవత్సరం బక్రీద్, రంజాన్ ఏర్పాట్లు ఏ విధంగా చేశారో అదేవిధంగా ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. బక్రీద్ సందర్భంగా గొర్రెలు, పొట్టేలు తదితర పశువులను ఖుర్బానీ చేసే సందర్భంగా వెలువడే వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ, మురుగుకాల్వల్లో వేయవద్దని కోరారు. మున్సిపల్ చెత్త వాహనాలు వస్తాయని వాటిలో వ్యర్థాలు వేసి పరిశుభ్ర వాతావరణానికి సహకరించాలని కోరారు. ఆయన వెంట శానిటరి ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, టీపీఎస్ అంజయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఎండి.మాజిద్, ఎంఏ ఎంఏ.సలీం, నాయకులు సమీఖాద్రి, సాజిద్, అమీర్, షరీఫ్, వసీం, యూనుస్ తదితరులు ఉన్నారు.

## అంగడిపేట నుండి దోనిపాముల వరకు డబుల్ రోడ్డు నిర్మాణం

**ప్రజాపక్షం/చండూరు:** అంగడిపేట నుండి దోనిపాముల గ్రామం వరకు రోడ్డు వెడల్పు కోసం 20కోట్ల రూపాయలతో నిధులు మంజూరు అయ్యినట్లు ఆర్ ఆండ్ బి చండూరు ఏఈ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆర్ అండ్ బి సిబ్బందితో బంగారిగడ్డ గ్రామంలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఇండ్లను పరిశీలించారు. అనంతరం రోడ్డు వెడల్పు కోసం రోడ్డు మధ్య నుండి ఎటు 33 ఫీట్లు ఉండే విధంగా మార్కింగ్ చేశారు. రోడ్డుకు ఇరువైపుల అండర్ డ్రైనేజీతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు ఏఈ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్యే పుట్టినరోజున అయోధ్యలో పూజలు



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పుట్టినరోజు సందర్భంగా అయోధ్యా రామమందిరంలో ఐలయ్య అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండలం ఇబ్రహీంపురం గ్రామానికి చెందిన కట్టెల సురేష్ యాదవ్ మాట్లాడుతూ తమ అభిమాన ప్రియతమ నాయకులు, ప్రజల మనిషి, ఆలేరు అభివృద్ధి ప్రదాత బీర్ల ఐలయ్య మీద అభిమానంతో అయోధ్యాలో పూజలు చేయడం జరిగిందని తెలిపారు. వీరిలో ఐలయ్య వీరాభిమాని కట్టెల సురేష్ యాదవ్, నాగాయపల్లి సోమరాజ్, పోలబోయిన నాగరాజు, సామల రవికుమార్ తదితరులు ఉన్నారు.

## ఘన సన్మానం

**ప్రజాపక్షం/దేవరకొండ :** ఎస్‌బిఐ ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా దేవరకొండ పట్టణానికి చెందిన ఎన్‌విటి ఎన్నికయ్యారు. బుధవారం బీసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సామాజిక వేత్త జాతీయ బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి డా. చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ సంఘం నాయకులతో కలిసి ఎన్‌విటిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పున్న వెంకటేష్, అబ్దుల్ కలాం, ఖాదర్ బాబా, లక్ష్మ ణ్, ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ ఫణింద్ర, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



## బిసిల సమస్యలు, రిజర్వేషన్లపై మంత్రిమండలిలో చర్చించి ప్రకటించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్ర క్యాబినేట్ సమావేశంలో బీసీల సమస్యలు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లపై చర్చించి ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 16నెలలు గడుస్తున్నా బీసీలకు ఇచ్చిన హామీలో ఏ ఒక్కటి కూడా నెరవేరలేదని, బీసీలకు ప్రతి సంవత్సరం సబ్ ప్లాన్ నిధులు ఇస్తామని ప్రకటించారని, ప్రస్తుతం దాని ఊసే లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలన్నింటిని విడుదల చేయాలని, ఉన్నత విద్య చదివే బీసీ విద్యార్థులందరికి ర్యాంకులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వాలని అన్నారు.

## ఎల్‌ఓసి అందజేత



**ప్రజాపక్షం/ ఎర్రవల్లి :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండఅలం కొండపేట గ్రామానికి చెందిన నర్సింహులు ఆపరేసన్ కొరకు 4,00,000/ రూపాయల ఎల్‌ఓసి కాఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.



## 12 ఎకరాలలో మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ మొక్కలకు భూమిపూజ

**ప్రజాపక్షం/ మానవపాడు:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం జల్లాపురం గ్రామంలోని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్వీఎస్ హాస్పటల్ వ్యవస్థాపకుడు డాక్టర్॥ రామిరెడ్డి పొలం గెస్ట్ హౌస్ ఉన్న 12 ఎకరాల పొలంలో భూమి పూజ చేసిన ఎమ్మెల్యే విజయుడు ఆయిల్ ఫామ్ చెట్లను నాటడం జరిగింది. మొక్కలను నాటిన అనంతరం జిల్లా, మండల ఉద్యాన ప్రభుత్వ వ్యవసాయ అధికారులతో ఫామాయిల్ సాగు పై చర్చించారు. ఈ సందర్భవగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రోత్సాహంతో ఆయిల్ ఫామ్ పంటలను మరింత విస్తృతంగా సాగు చేయించాలని, ప్రతి రైతుకు ఫామాయిల్ మొక్కలు అందించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. ఈ పంట 25 మంచి 30 ఏళ్ల జీవన కాలం కలిగి ఉంటుంది. ఇతర నూనె పంటల కంటే మూడు రెట్ల అధిక దిగుబడిని, తక్కువ నీటి వినియోగంతో పాటు వ్యవసాయ ఆదాయ స్థిరీకరణకు అత్యుత్తమ మార్గం కామట్టి ఈ అలంపూన్ నియోజకవర్గంలోని రైతులకు అయిల్ ఫామ్ సాగు పై అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు నేరుగా గ్రామాల్లోకి వెళ్లి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో అయిల ఫామ్ పంటను మరింత విస్తృతంగా సాగు చేయించాలని, ఈ నియోజకవర్గంలో ఉన్న ప్రతి రైతుకు సామాయిల్ మొక్కలు అందించేందుకు తగిన చర్యలు చేపట్టాలని అదికారులను ఆదేశించారు. ఈ మానవపాడు మండలంలో ఉన్న మద్దూర్, చండూరు, జల్లాపురం గ్రామాలలో సాగవుతున్న ఫామయిల్ పంటను చూసి రాష్ట్రం మొత్తం ఆశ్చర్యపోవాలి అని ఇది కేవలం పంట కాదు, భవిష్యత్ ఆదాయానికి బలం అని ఎమ్మెల్యే విజయుడు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయుడు , పుల్లూరు రఘు రెడ్డి, ఎస్‌విఎస్ హాస్పటల్ డాక్టర్॥ రామిరెడ్డి జిల్లా ఉద్యాన అధికారి ఎం.ఎ. అక్బర్, పి. ఇమ్రానా, మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్, ఏఈవో మణి ప్రకాష్, అయిల్ ఫామ్ క్షేత్ర స్థాయి అధికార బృందం, రైతులు పాల్గొన్నారు.

# పేదలను వంచిస్తున్న పాలకులు

-ప్రజా సమస్యలను పరిష్కరించాలి
-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు జానిమియా




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన పాలకులు ప్రజలను వంచించి పాలన సాగిస్తున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్‌కె జానిమియా తెలిపారు. బుధవారం ఖమ్మం నగరంలోని గిరిప్రసాద్ భవన్‌లో రఘునాథపాలెం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం పల్లెపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జానిమియా మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల ను అమలు చేస్తామని గద్దెనెక్కి రెండేళ్లు కావస్తున్నా ఒక గ్యారెంటీ కూడా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతుభరోసా, రుణమాఫీ వంటి హామీలు పూర్తి స్థాయిలో ఎవరికి అందలేదని ఆయన తెలిపారు. రాజీవ్ యువవికాసం పేరుతో నిరుద్యోగ యువకులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ కమిటీలు సూచించిన వారికే మంజూరు చేస్తున్నారని దీని వల్ల అర్హులు నష్టపోతున్నారని ఆయన తెలిపారు. ఎన్నకల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తుందని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందని అందుకే బడ్జెట్‌లో నిధుల కేటాయింపు తగ్గిస్తూ వస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సిపిఐ పోరాటాలు సాగిస్తుందని తెలిపారు. గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సిపిఐ శ్రేణులు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, మండల సహాయ కార్యదర్శి బాగం ప్రసాద్, నాయకులు జూల వెంకటేశ్వర్లు, బోడ చిన, రావెళ్ల సురేష్, నాగ, గరిడ రాంబాబు, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ సాగు లాభదాయకం



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** పామాయిల్ సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ అధికారి ఎంవి మధుసూదన్ తెలిపారు. బుధవారం రఘునాథపాలెం మండలం బాటపేట గ్రామాల్లో రైతుల పామాయిల్ తోటల్లో జరిగిన రైతుల ముఖాముఖి సదస్సులో ఉద్యానవన అధికారి ఎంవి మధుసూదన్ పాల్గొని మాట్లాడారు. పామాయిల్ సాగులో అంతర పంటగా వక్క, కోకో, మునగ, సుగంధ పంటలను వేసుకుని ఆదాయాన్ని పొందవచ్చునని ఆయన తెలిపారు. పామాయిల్ సాగు ఎందుకు వేయాలి, ఇతర పంటలతో పోలిస్తే వచ్చే లాభాల గురించి రైతులకు వివరించారు. పామాయిల్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వర్లు, ఉద్యాన అధికారి నగేష్, రైతులు మానుకొండ రాధాకిషోర్, గ్రోద్రెజ్ కంపెనీ ప్రతినిధులు రామకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

ఎమ్మెల్యే రాగమయి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ప్రతి ఇంటిపై కాంగ్రెస్ జెండా ఎగరాలని, కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, పేదలకు సంక్షేమం పథకాలు అందిస్తూ, పల్లెలను, పట్టణాలను అభివృద్ధి పదం వైపు నడిపించేది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం పట్టణంలోని 1,2,3,4,17 వార్డులలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, ప్రజలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రతి పేదవాడికి అందాలని, కాంగ్రెస్ జెండా ప్రతి ఇంటి పై ఎగరాలని, అందుకు అందరు కలిసి కట్టుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని కొనియాడారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటామని, ప్రజలు కష్ట సుఖాల్లో తోడు, నీడగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్, కుమారి, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ గాదే చెన్నకేశవరావు, చలగుళ్ళ నర్సింహరావు, కమల్ పాషా, సుజలరాణి, పింగుల సామ్యేల్, మున్సిపల్ కమీషనర్ నరసింహ, హౌసింగ్ ఆఫీసర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట కృష్ణప్రసాద్ మృతిపట్ల కలెక్టర్ సంతాపం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** చిరునోముల ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపా ధ్యాయునిగా పనిచేస్తున్న నల్లగట్ల వెంకటకృష్ణప్రసాద్ మృతి పట్ల జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విచారం వ్యక్తం చేశారు. బుధవారం ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెంలో గల వారి స్వగృహంలో ఉంచిన వెంకటకృష్ణప్రసాద్ భౌతికాయాన్ని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

# 6న వైరాలో మదన్‌లాల్ సంతాప సభ



**ప్రజాపక్షం/వైరా:** వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ సంతాప సభను నిర్వహించనున్నట్లు బిఆర్‌ఎస్ నాయకులు తెలిపారు. ఈ నెల6న శుక్రవారం వైరా రింగు రోడ్డు వద్ద ఈ సంతాప సభను నిర్వహించనున్నారు. అన్ని రాజకీయ పార్టీలను ఈ సంతాప సభకు ఆహ్వానిస్తున్నారు. బిఆర్‌ఎస్ శ్రేణులు మదన్‌లాల్ అభిమానులు ప్రతిఒక్కరూ ఈ సంతాప సభలో పాల్గొనాలని బిఆర్‌ఎస్ నాయకులు తెలిపారు. ఉదయం 9గంటలకు సంతాప సభ ప్రారంభమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్యాంకుల వేధింపులతో మహిళ ఆత్మహత్య

ప్రైవేట్ బ్యాంక్‌పై చర్యలు తీసుకోవాలి : సిపిఐ



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** టాటా స్టార్టింగ్ బంధన్ ప్రైవేట్ బ్యాంకు వారి వేదింపులతో బుధవారం ఓ మహిళ బలవన్మరణానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు తక్షణమే మహిళని స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ తరలించారు.విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న మహిళను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళ బలవన్మరణానికి కారణమైన ప్రైవేట్ బ్యాంకులపై చర్యలు తీసుకోవాలని, బేగంను వేధించిన ప్రైవేట్ బ్యాంకు సిబ్బంది, అధికారులపై కేసు నమోదు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. బేగం టాటా స్టార్టింగ్ బంధన్ బ్యాంకుల వద్ద అప్పు తీసుకుని నెల, నెల సక్రమంగానే చెల్లిస్తుందని. ఈ మధ్యకాలంలో ఆమెకు అనారోగ్యం కారణంగా ఒక నెల ఈఎంఐ చెల్లించకపోవడంతో ఆమె ఇంటికి చేరుకున్న సిబ్బంది ఆమెను అసభ్య పదజాలంతో దూషిస్తూ, నీవు అప్పు కట్ట లేకపోతే, చనిపోవాలని, చనిపోతే ఇన్సూరెన్స్ వస్తుందని అది కంపెనీకి యాడ్ అవుతుందని, నీవు చనిపోయి అయినా సరే అప్పు కట్టాలని వేధించడంతో ఆమె మానసిక వేదనతో, అవమానం తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిందని, ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన సిబ్బందిపై హత్యా నేరం కేసు నమోదు చేయాలని దండు డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ప్రైవేటు బ్యాంకులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వేంసూరు మండల నాయకులు కిన్నెర మారయ్య, సంతోష్, జాకీర్ పాల్గొన్నారు.

# మంచినీటి కోసం

# ఖాళీ బిందెలతో మహిళల నిరసన



**ప్రజాపక్షం/బోనకల్ :** మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో కొన్ని రోజులుగా మంచినీరు రావడంలేదని బుధవారం ఖాళీ బిందెలతో మహిళలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20రోజులుగా మిషన్ భగీరథ నీరు అందక తాగునీటి కోసం అనేక అవస్థలు పడుతున్నామని అన్నారు. ఈ విషయమై ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా మా గోడును పట్టించుకోవటం లేదన్నారు. మిషన్ భగీరథ పైపులు పగిలి పోయాయని, అందుకే తాగునీరు రావడం లేదని, బాగు చేయటానికి నిధులు లేవని అధికారులు చెప్పుతున్నారన్నారు. ప్రస్తుతం ఎండలు బాగా దంచికోడుతున్న సమయంలో కనీసం గొంతు తడుపుకునేందుకు మంచినీరు అందక, కొనే పరిస్థితి లేక నానా యాతన పడుతున్నామని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైపులైన్లను బాగు చేసి మంచినీటిని అందించి తమ కష్టాలను తీర్చాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని భద్రమ్మ, కొమ్మినేని ప్రమీల, తోటల రమణ, కొమ్మినేని నిర్మల, సుంకర వెంకటరావమ్మ, దప్పు రంగయ్య, గొప్ప వీరబాబు, సీతారాములు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన అడిషనల్ డిసిపి




**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని హనుమ తండా వద్ద పశువుల అక్రమ నియంత్రణ కోసం ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ ను ఖమ్మం జిల్లా అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల అక్రమ రవాణాను పోలీసులు మినహా ఎవరు వాహనాలను స్వయంగా ఆపకూడదని నిబంధనలు విరుద్ధంగా అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచార ఇవ్వాలని సూచించారు. చట్టాన్ని ఎవరూ కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతి భద్రతలకు విఘాతం కల్పించే విధంగా తీసుకొని రావద్దని అన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సరిహద్దు చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేస్తామని అన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు భక్తి మర్యాద శ్రద్ధలతో, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైనచోట్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.